## చైన్ అపహరించిన వ్యక్తి అరెస్ట్..
## 24 గంటల్లో కేసు చేదించిన పోలీసులు..




**రామకృష్ణాపూర్, మే 27, (మన సమాజం):**
రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల శ్రీనివాస్ నగర్ లో ఓ మహిళ మెడలో నుండి చైన్ అపహరించిన వ్యక్తులను స్థానిక పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మందమర్రి సీఐ పర్స రమేష్ వివరాలను వెల్లడించారు. శ్రీనివాస్ నగర్ కు చెందిన నల్లాల రామమల్లక్క ఇంట్లో నిద్రిస్తుండగా ఆమె మేడలో ఉన్న బంగారు గొలుసును అదే కాలనీకి చెందిన గజ్జి శ్యాం అతని భార్య రమ అపహరించినట్లు తెలిపారు. బాధితురాలు రామమల్లక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న సమయంలో అపరిచిన సొత్తును మంచిర్యాలకు అమ్మడానికి తీసుకెళుతున్న సమయంలో స్థానిక ఏరియా హాస్పిటల్ రోడ్డు వద్ద నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితులు జల్సా లకు అలవాటు పడి దొంగతనానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. కేసు నమోదైన 24 గంటల లోపే కేసు చేదనలో చాక చక్యంగా వ్యవహరించిన పట్టణ ఎస్సై శ్రీధర్, పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు.

## క్యాతనపల్లిలో రేటినా పేయింట్స్ ప్రారంభం..



**రామకృష్ణాపూర్, మే 27, (మన సమాజం):**
రేటినా పెయింట్స్ వ్యాపారాన్ని మంచిర్యాల క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దరాగడి మెయిన్ రోడ్ జిఆర్ఎం టౌన్ షిప్ సమీపంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రేటినా పెయింట్స్ ఉద్యోగులు, వ్యాపార యజమాని ఆడెపు తిరుపతి మాట్లాడుతూ రేటినా పెయింట్స్ అనేది తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 130 బ్రాంచ్ లలో స్థాపించబడి వ్యాపార రంగంలో దూసుకుపోతూ కస్టమర్ల మన్ననలు పొందుతుందన్నారు. మార్కెట్లో లభించే ఇతర పెయింట్లు కంటే నాణ్యతతో తక్కువ ధరకే కస్టమర్లకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. నేరుగా కంపెనీ నుండి కస్టమర్లకు విక్రయించడం ద్వారా కస్టమర్లు లాభపడతారు కనుక పెయింటర్లు, కస్టమర్లు వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ ప్రారంభోత్సవానికి మున్సిపల్ చైర్మన్ గోడిడిసెల సంధ్యా రాణి-రాజారమేష్, గాండ్ల సమ్మయ్య, పొలం సత్యం, వనం సత్యనారాయణ, పట్టణ పుర ప్రముఖులు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు.

## సిరి ఫౌండేషన్ ఆర్థిక సహాయం..



**రామకృష్ణాపూర్, మే 27, (మన సమాజం):**
మున్సిపాలిటీ పరిధిలోని 18 వ వార్డు కు చెందిన భాస్కర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతని కుటుంబానికి సిరి ఫౌండేషన్ సభ్యులు ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సరిగమల తిరుపతి అధ్యక్షులు కరగొండ సాయికుమార్ మాట్లాడుతూ మృతుడు భాస్కర్ మంచిర్యాలలోని ఓ మొబైల్ షాప్ లో పనిచేస్తూ కుటుంబంతో జీవనం సాగిస్తున్నాడని, దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. దాతల సహాయంతో భాస్కర్ కుటుంబానికి అండగా నిలవాలని 10000 రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేసినట్లు వారు తెలిపారు. అలాగే పట్టణంలోని నిరాశ్రాయులకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిరి ఫౌండేషన్ సభ్యులు ఉప్పు శేఖర్, సచిన్, నవీన్, రామ్, బిఆర్ఎస్ యూత్ నాయకులు రామిడి లక్ష్మీకాంత్, రాజు పాల్గొన్నారు.

### అధికారుల పై.. ఆరోపణలు పట్టని..

# పోలీస్ శాఖ..?!

- ఫిర్యాదుదారులకు తప్పని వేధింపులు
- ఉన్నతాధికారులను ఆశ్రయించినా.. ఉత్తుత్తి విచారణతోనే సరి
- శాఖాపరమైన చర్యలకు వెనుకంజ
- జిల్లాలోని పలు పోలీసు స్టేషన్లలో ఇదే పరిస్థితి
- చర్యలు తీసుకునేది లేదు.. న్యాయం జరిగేది లేదు
- సివిల్ పంచాయతీలంటే తెగ సంబర పడి పోతున్న వైనం

**మంచిర్యాల,మే 27,(మన సమాజం) :**

**పోలీస్ శాఖలో అధికారుల పై ఎన్ని ఆరోపణలు వచ్చినా.. ఎందుకు పట్టించుకోవడం లేదు..? లిఖిత పూర్వక ఫిర్యాదులపై ఉన్నతాధికారులు ఉత్తుత్తి విచారణతోనే ఎందుకు సరి పెట్టుకుంటున్నారు..? సామాన్య ప్రజల్లో ఇప్పుడు తలెత్తుతున్న సందేహం ఇది. పైగా ఫిర్యాదు చేసిన బాధితులకే తిరిగి వేధింపులు తప్పడం లేదని, సివిల్ పంచాయతీలంటే తెగ సంబర పడి పోతున్నారనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. కొంత కాలంగా జిల్లాలోని పలు పోలీసు స్టేషన్లలో ఇదే పరిస్థితి నెలకొందని కూడా వాపోతున్నారు. ఇలాగైతే బాధితులకు న్యాయం జరగడం కల్లేనని, రానురాను శాఖలో పూర్తిగా పారదర్శకత, జవాబుదారీతనం లోపిస్తున్నదనే అభిప్రాయాలు లేకపోలేదు. కొందరి వల్ల ప్రజల్లో పలచబడి పోతున్న శాఖ ప్రతిష్ట ఇలాగే మసకబారి పోకుండా ఉన్నతాధికారులు కఠిన చర్యలకు ఉపక్రమిస్తేనే మేలు అన్న అభిప్రాయాల నేపథ్యంలో 'మన సమాజం' ప్రత్యేక కథనం...**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ మధ్య కాలంలో కొందరు అధికారులు తమ సొంత ఎజెండా అమలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. న్యాయం కోసం వచ్చే వారిని ఫ్రెండ్లీగా చూడకుండా.. వివిధ అంశాలతో మడత పేచీ పెట్టి మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలుస్తోంది. పర్యవసానంగా ఇక గత్యంతరం లేదని భావించి ఉన్నతాధికారులను ఆశ్రయించాల్సిన అనివార్య పరిస్థితులు నెలకొనాల్సి వస్తోంది. అక్కడైనా తమకు న్యాయం జరుగుతుందని అనుకుంటే.. ఉన్నతాధికారులు ఉత్తుత్తి విచారణతోనే సరి పెట్టుకుంటున్నారని పలువురు బాధితులు వాపోతున్నారు. కొంత మంది అధికారుల వ్యవహార శైలి వల్లే చాలా మంది పోలీసు స్టేషన్లకు వెళ్ళడానికి సంశయిస్తున్నారని, పారదర్శకత జవాబుదారీతనం లోపిస్తున్నదని కూడా చెబుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అంచనా వేసుకోవచ్చు.

### సివిల్ పంచాయతీలంటే సంబరమే..?

జిల్లాలోని పలువురు పోలీసు అధికారులు సివిల్ పంచాయతీలంటే 'చేయి' కొరుక్కోవడం, సివిల్ తగాదాల్లో ఊరికే తలదూర్చడం పార్కుగా




పెట్టుకుంటుండడం ఆ శాఖకు తలబొప్పి కట్టిస్తోంది. వద్దు మొర్రో అన్నా.. సివిల్ కేసుల్లో వేలు పెట్టడమే శాఖ ప్రతిష్ట మసకబారి పోవడానికి దారి తీస్తోందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొందరి బకాయి ఆర్థిక లావాదేవీలు, వివాదాస్పద భూ ఆక్రమణల లాంటి వాటిని సెటిల్ మెంట్ చేసేందుకు అత్యుత్సాహం చూపుతుండడం కూడా శాఖ పరువును పలచబడేలా చేస్తున్నదని తెలుస్తోంది. కొందరి వల్లే ఇలాంటి పరిస్థితులు అనివార్యంగా నెలకొంటున్నాయని, వీటికి చెక్ పెట్టకపోతే భవిష్యత్తులో మరింత చెడ్డ పేరు కొని తెచ్చుకోవాల్సి వస్తోందని పలువురు భావిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలే కాకుండా, న్యాయస్థానాలు సైతం సివిల్ అంశాల్లో తలదూర్చకూడదని సూచించినా.. వాటిని పెడచెవిన పెడుతుండడమే ఇందుకు ప్రధాన కారణం.

### ఎటొచ్చీ బాధితులకే ఇబ్బందులు..!

పోలీస్ శాఖలోని నిర్లక్ష్య వైఖరి, కొంత మంది అధికారుల తీరు బాధితులకు ఇబ్బందులు తెచ్చి పెడుతోంది. ఫిర్యాదుల పై సమగ్ర విచారణ జరపకుండా.. పైరవీలకు ప్రాధాన్యత ఇస్తుండడం బాధితులను బాధల్లో కూరుకు పోయేలా చేస్తున్నదని స్పష్టం అవుతోంది. భూ దందాలు, బ్లాక్ మార్కెట్, నిషేధిత గుట్కా, బెల్ట్ షాపుల నిర్వహణ, రేషన్ బియ్యం అక్రమ వ్యాపారాలు నెరిపే వారి పంచన చేరి సామాన్యులను సతాయిస్తుండడం.. ఇవన్నీ పోలీస్ శాఖకు తలవొంపులు తీసుకొస్తున్నాయి. ఇప్పటికైనా.. కమిషనరేట్ పరిధిలోని ఉన్నతాధికారులు కఠిన వైఖరి అవలంభిస్తేనే.. అక్రమ వ్యవహారాలకు అండగా నిలుస్తున్న కొంత మంది అధికారుల ఆగడాలకు అడ్డుకట్ట పడుతుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. లేని పక్షంలో నిజాయితీగా పని చేసే వారున్నా.. కొంత మంది వల్ల శాఖకు మచ్చ రాక తప్పదని, పటిష్ట చర్యలే శాఖ పై ప్రజల్లో ఎనలేని నమ్మకాన్ని పాదు గొలుపుతాయని పలువురు చర్చించుకుంటున్నారు.

## ప్రజా ప్రభుత్వం ఇది రైతు ప్రభుత్వం

**ధర్మపురి మే 27**
ఇచ్చిన మాటకి కట్టుబడి ఆహర్నిశలు రైతు సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని నిరూపిస్తూ, ధర్మపురి ఎమ్మెల్యే సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మెన్ శ్రీ సంగనభట్ల దినేష్ దొంతాపూర్ లో ఉన్నటువంటి మొక్కజొన్న మార్కెట్లో మొక్కజొన్నను స్వయంగా దగ్గర ఉండి కంటా వేపిచ్చి 10 ట్రాక్టర్ లలో. లోడింగ్ చెప్పిచ్చినారు, నిన్నటి రోజు వెల్గటూర్ లో మంత్రి స్వయానా సొంత ఖర్చులతో చదును చేపించిన గోడౌన్ లలోకి మొక్కజొన్న ని అన్లోడ్ చేపిచ్చి, రైతులకి ప్రభుత్వం తరుపున, మంత్రి తరువున భరోసా కల్పించడం జరిగింది . ప్రభుత్వం చెప్పిన విధంగా చివరి ధాన్యపు గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రానున్న 3 -5 రోజుల్లో వరి ,మొక్కజొన్న మార్కెట్ లలో ఉన్న ధాన్యన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి కొనుగోలు చేసిన 3 రోజుల్లోనే ఎన్నడూ లేని విధంగా రైతుల బ్యాంకు అకౌంట్ లలో డబ్బులు జమ చెయ్యడం జరుగుతుంది అని, ప్రతిపక్షాలు , పుకార్లని రైతులు ఎవ్వరు పట్టించుకోవలసిన అవసరం లేదు అని ప్రతి రైతు పండించిన పంటని ఈ రైతు ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతు కళ్ళలో ఆనందం చూడటమే ఈ ప్రభుత్వం ,మరియు పెద్దలు మంత్రి లక్షణ్ కుమార్ ఆశయం అని తెలిపారు .

## పోష్ యాక్ట్ చట్టం సి బాక్సుల గురించి అవగాహన



**మెట్టుపల్లి, మే 27**
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా వారోత్సవాల ఆరు రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు మూడవరోజు కార్యక్రమం మెట్పల్లి పట్టణం మున్సిపాలిటీ సమావేశ మందిరంలో నిర్వహిశీ చారుఈ కార్యక్రమనికిమెట్ పల్లి మండల పరిధిలోనిప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగినీలకు అవగాహన కలిగించడం జరిగింది, మెట్పల్లి ఐసిడిఎస్ సిడిపిఓ మనేమ్మ,అధ్యక్షతన మండల విద్యాధికారిని కనకతార, మున్సిపాలిటీ మేనేజర్ వెంకటలక్ష్మి మరియు జగిత్యాల జిల్లా సఖి లావణ్య, హబ్ నుండి హేమ, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నుండి రజిత, ఐ సి పి ఎస్ నుండి జాన్సన్, పాల్గొని పోష్ యాక్ట్ అండ్ సి బాక్స్ గురించి కమిటీ ఎలా ఏర్పాటు చేసుకోవాలి కమిటీల పనితీరు గురించి సీబాక్స్ లో ఫిర్యాదు చేయడం ఎలా సి బాక్స్ అంటే ఏమిటి వాటి సౌకర్యాలు సురక్షిత పని ప్రదేశం మన హక్కు గురించి యజమాని బాధ్యతలు గురించి ఐసి ఎల్ సి గురించి పూర్తి అవగాహన కలిగించడం జరిగింది మరియు పోష్ చట్టం 2013 ప్రతిజ్ఞ చేయించి పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ మనేమ్మ, సూపర్వైజర్ ప్రతిభ ప్రభుత్వ అధికారినిలు అంగన్వాడీ టీచర్స్ ఆర్పీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

